నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
గురువారం | 14 డిసెంబర్ 2023 పేజీలు 8

# జగన్ పార్టీకి సింగిల్ డిజిటే


మాట్లాడుతున్న బీటీనాయుడు

- ఓటమి భయంతో అభ్యర్థులను మార్చుతున్నాడు
- కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బీటీ నాయుడు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ సింగిల్ డిజిట్ వస్తుందని కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు అన్నారు. బుధవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో ఒక్క అవకాశం అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. వైఎస్ జగన్ ఓటమి భయంతోనే నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చుతున్నాడన్నారు. జగన్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం జరిగిందన్నారు. మరోసారి మిగతా 2లో

### కరువు ప్రాంతాలను
# కేంద్ర బృందం పరిశీలన


ఆముదం పంటను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

## నిరుత్సాహ పరిచిన కేంద్ర బృందం

- ఆముదం పొలంలో పంట పరిశీలన
- 15 నిమిషాల్లో వెనుతిరిగిన అధికారులు

**దేవనకొండ, మేజర్‌న్యూస్ :**
ఈ యేడాది రైతులు వేసుకున్న తమ పంటలు వర్షాభావ పరిస్థిలు నేపథ్యంలో పూర్తిగా నష్టపోయిన సంగతి తెలిసిందే. అయితే ఆయా మండల అధికారుల నివేధికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కాస్తైనా ఆదుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. ఇందులో బాగంగా కేంధ్ర ప్రభుత్వం కూడ రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కేంధ్ర బృందం ద్వారా మండలాలలోని పొలాలను పరిశీలించేందుకు ప్రణాళికలు రూపొందించింది. కేంధ్ర బృందం కరువు ప్రాంతాలను పరిశీలించేందుకు వస్తున్నారనే విషయాన్ని గత కొన్ని రోజులుగా ఆయా మండలాల అధికారులు రైతులకు సూచించారు. దీంతో రైతులు మిగతా 2లో

### విరూపాపురంలో కరువు ప్రాంతాలను
## కేంద్రం బృందం పరిశీలన

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :**
కేంద్ర కరువు బృందం బుధవారం మండల పరిధిలోని విరూపాపురం గ్రామంలో పంట పొలాలను కరువు బృందం ముఖ్య అధికారిణి నితిఅయోగ్, సీనియర్ మిగతా 2లో


కేంద్ర బృందానికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ, రైతు సంఘం నాయకులు

### ఈ ఏడాది భారీగా నష్టపోయామని కేంద్ర కరువు బృందం వద్ద
## రైతుల వినతి

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :**
మండల పరిధిలోని బిల్లేకల్లు, చిరుమాన్‌దొడ్డి గ్రామాల్లో వర్షాభావ పరిస్థితుల వలన దెబ్బతిన్న పంటలను బుధవారం కేంధ్ర బృందం సభ్యులు నీతి అయోగ్, సీనియర్ రీసెర్చ్ అధికారిణి మిగతా 2లో


టమోటా పంటను పరిశీలిస్తున్న కేంద్ర కరువు బృందం

### నష్టపోయిన ప్రతి రైతుకు కరువు సహాయం
## అందేలా చూడండి

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :**
నష్టపోయిన ప్రతి రైతుకు కరువు సహాయం అందేలా చూడాలని కరువు బృందానికి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. బుధవారం చిన్నహుల్తి, జూటూరు గ్రామాల్లో పొలాలను మిగతా 2లో


పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కరువు బృందం

### ఎన్నికలకు
# సిద్ధం కండి

- బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి


బొగ్గరపు నటరాజ్‌ను సత్కరించిన బీజేపి నాయకులు, కార్యకర్తలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్**
రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలకు బీజేపి నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలని నంద్యాల జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. బీజేపి బలోపేతంలో భాగంగా బుధవారం పట్టణంలోని రోటరీక్లబ్ నందు డోన్ అసెంబ్లీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నంద్యాల మిగతా 2లో

కనపడని రేషన్ బండ్లు...
వెతుకుతున్న కార్డుదారులు 8లో

ఎల్లెల్సీ హంద్రీనీటితో
గాజులదిన్నె ప్రాజెక్టు కళకళ 8లో

# పిచ్చి కుక్కల స్వైర విహారం





**బండిఆత్మకూరురూరల్, మేజర్ న్యూస్:**
మండలంలోని సంత జూటురు గ్రామంలో గత రెండు రోజుల నుండి పిచ్చికుక్క సైర విహారంతో ఇద్దరు పిల్లలు తీవ్ర గాయాలపాలైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలో పిచ్చికుక్కలు గ్రామపంచాయతీ సిబ్బంది పట్టికపోవడంతో బుధవారం రెండేళ్ల పాప శ్రీవాణి పై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచింది. గాయపడిన పాప శ్రీ వాణిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో చేర్పించారు. గత సోమవారం ఇదే గ్రామానికి చెందిన నాలుగు సంవత్సరాల బాలుడు నాగచక్రిని కంటి దగ్గర పిచ్చి కుక్క దాడి చేయడంతో హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందజేస్తున్నారు. సంఘటన జరిగి రెండు రోజులైనా గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అదే పిచ్చి కుక్క మరో పాపను దాడి చేసి మిగతా 2లో

సూర్య

గురువారం | 14 డిసెంబర్ 2023

ఈ ఏడాది భారీగా నష్టపోయామని కేంద్ర కరువు బృందం వద్ద

# రైతుల వినతి

(మొదటిపేజీ తరువాయి)

అనురాధ బట్టన్‌లు పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లో సాగు చేసిన పత్తి, టమోటా, మిరుప పంటలను వారు పరిశీలించారు. కరువు రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు నరసింహుడు, చిన్న ఈరన్నలు ఈ ఏడాది తాము సాగు చేసిన పంటలను దెబ్బతిన్నాయని, పెట్టిన పెట్టుబడులు కూడ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పంటనష్టంపై అధికారి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికను పంపిణీ చేస్తామన్నారు. అనంతరం సీపీఐ, సీపీఎం నాయకులు వేర్వేరుగా వినతిపత్రాలను సమర్పించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం అసిస్టెంట్ అడ్వైజర్ సంతోష్, డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రీబ్యూషన్ అండర్ సెక్రటరీ సంగీత్ కుమార్, అగ్రికల్చర్ అధికారి గోపాల్‌రెడ్డి, సీపీఓ హేమ ప్రభాకర్ రాజు, డ్వామా పిడి అమర్నాథ్‌రెడ్డి, వ్యవసాయ శాఖల అధికారులు నాగేంద్ర, విరుపాక్షి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పార్టీకి సింగిల్ డిజిటే

(మొదటిపేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చేందుకు కల్లబొల్లి మాటలు చెబుతున్నాడని ఆరోపించారు. అందుకోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రానుందన్నారు.

# ఎన్నికలకు సిద్ధం కండి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా బీజేపి అధ్యక్షురాలు బైరెడ్డి శబరి ముఖ్య అతిధిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సమయానికి నియోజకవవర్గంలో బీజేపిని అట్టడుగు స్థాయి నుండి పైకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపి పార్టీకి ప్రజలలో నమ్మకం వచ్చేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిషలు కష్టపడాలని సూచించారు. అనంతరం బీజేపి అభ్యున్నతికి కృషి చేసిన సీనియర్ నాయకులు బొగ్గరపు నటరాజ్‌ను బీజేపి నాయకులు పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగంటి రమేష్‌నాయుడు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణయాదవ్, డోన్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ సందు వెంకటరమణ, బొగ్గరపు నటరాజు, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెద్దు కిరణ్, కార్యదర్శి వడ్డె మహరాజ్, ఓబిసి మోర్చ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కేసి మద్దిలేటి, ఎస్టి మోర్చ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివశంకర్, డోన్ మండల అధ్యక్షులు బొంకూరి రవికుమార్, నాయకులు బోయ బాలకృష్ణ, భరణీరమేష్, దేవేంద్ర, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్కల స్వైర విహారం

(మొదటిపేజీ తరువాయి)

గాయపరిచింది. గ్రామంలో పిచ్చికుక్క స్వైరవాహనం చేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యంతో తమ పిల్ల ప్రాణాలు అరచేతిలో పట్టుకొని బతుకుతున్నామని కనీస చర్యలు అధికారులు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు వాపోయారు. గ్రామంలో ఏ వీధి చూసిన పగలు రాత్రి తేడా లేకుండా కుక్కల స్వైర విహారం అధికంగా ఉందని ఉన్నతాధికారుల స్పందించి కుక్కల బారినన్ని రక్షణ కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా ఈ ఓ ఆర్ డి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి చౌడప్పతో కలిసి బుధవారం రాత్రి గ్రామంలో మైక్ ద్వారా ప్రచారం చేశారు. గాయపడిన శ్రీవాణి తల్లిదండ్రులకు సొసైటీ డైరెక్టర్ కొంగిస శివశంకర్, జడ్పీ స్కూల్ మాజీ చైర్మన్ దూదేకుల మౌలాలి ఫోన్లో మాట్లాడి అండగా ఉంటామని మెరుగైన వైద్య సేవలు కోసం భరోసా నందించారు

ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేయాల్సిన బాధ్యత

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింప జేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాయికాటి బెనర్జీ అన్నారు. బుధవారం పట్టణంలోని విశ్రాంతి భవన్ దగ్గర పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ నెలలో హైదరాబాదులో జరిగిన మాదిగల విశ్వరూపం మహాసభకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక కుల సంఘం సమావేశానికి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రావడం అభినందనీయం అన్నారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ న్యాయం చేస్తుందనే ఆశతో వున్నామని తెలిపారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టినపుడు నిజమవుతుందని తెలిపారు. అందుకోసం మాదిగ జాతితో పాటు మాదిగ ఉప కులాలను వర్గీకరణ కోరుకునే శక్తులను ఏకం చేసి కమిటీల రూపంలో బలోపేతం చేసుకొని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని ఎంఆర్‌పీయస్ శ్రేణులకు పిలుపునిచ్చారచు. అదే విధంగా వర్గీకరణ జరిగితే సంబరాలు చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఏది ఏమైనా జనవరి నెలలో జడ్జిమెంట్ కోసం, సుప్రీం కోర్టు తీర్పు కోసం యావత్ జాతి మొత్తం ఎదురు చూస్తుందన్నారు. జనవరి నెలలో నిర్వహించే కురుక్షేత్ర మహాసభ నిర్వహిస్తున్నామని ఎంఆర్‌పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా క్రిష్ణ మాదిగ తెలిపారన్నారు. ఈ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, రాబిన్‌సన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాయికాటి బెనర్జీ

# నిరుత్సాహ పరిచిన కేంద్ర బృందం

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర బృందం తమ గోడును కళ్లారా చూసైనా తమను ఆదుకుంటారనే భావనతో నేటి వరకు ఎదురు చేశారు. అనుకున్నట్లుగానే బుదవారం దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల రెవెన్యూ ఫరిదిలో పంటలను పరిశీలించేందుకు మండల వ్యవసాయాధికారి సురేష్ బాబుతో కలిసి కేంద్ర పరిశీలన బృందం చేరుకుంది. అయితే వారు 3 గంటల 35 నిమిశాలకు చేరుకుని అక్కడ రైతు వేసిన ఆముదం పంటను పరిశీలించి రైతులతో మాట్లాడి 3 గంటల 50 నిమిశాలకు కేవలం 15 నిమిశాలలోనే తమ పరిశీలనను ముగించి వెళ్లారు. దీంతో తమ భాదను చెప్పుకోవాలని అక్కడికి చేరుకున్న రైతలకు నిరుత్సాహం తప్పలేదు. ఈ పరిశీలనకు అధికారులు, కేంద్ర బృందం ఇంత హంగామా చేయాలా అని మండి పడ్డారు. మండలంలో అత్యధికంగా వేరుశెనగ. పత్తి పంటలు వేసుకున్నారని అధికారులు ఆముదం పంటను పరిశీలిస్తే ఏం ఫలితం ఉంటుందని ఆవేధనను వ్యక్తం చేశారు.

**ఎకరాకు 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి : సిపిఐ**

వర్షాభావ పరిస్థితులతో పూర్తిగా నష్టపోయిన రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎకరాకు 50 వేలు నష్టపరిహం ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి నర్సారావ్, సిపియం జిల్లా నాయకులు వీరశేఖర్‌లు కరువు



,మాట్లాడుతున్న నర్సారావ్

పరిశీలన బృందాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా నియంత్రించేందుకు కరువు సహాయక చేపట్టాలని కోరారు.

మండలంలోని రైతులు అధికంగా వేరుశెనగ, పత్తి, కంది, తదితర పంటలు వేసుకున్నారు ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో పెట్టుబడులు కూడ రాక చాలా మండి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. కాబట్టి కరువు బృందం రైతుల పరిస్తితులను దృష్టిలో ఉంచుకుని నివేదికలను అందించి కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

విరూపాపురంలో కరువు ప్రాంతాలను

# కేంద్ర బృందం పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

రీసెర్చ్ అదికారిణి అనురాధ బట్టన్‌లు పరిశీలించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లో కూడ తీవ్రమైన కరువు కాటకాలు సంతరించుకున్నాయని, అధిక సంఖ్యలో రైతు కుటుంబాలు వలసబాట పట్టే దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని కేంద్ర పరిశీలన బృందం దృష్టికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు కల్లుబావి రాజు, సుదర్శన్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నరసప్ప, ఎల్లప్పలతోపాటు రైతు సంఘం నాయకులు వ్రాతపూర్వకంగా వినతిపత్రంలో పొందుపరిచి కరువు కేంద్ర పరిశీలన బృందం దృష్టికి వివరించారు. ఈ సందర్భంగా అజయ్‌బాబు, లక్ష్మీరెడ్డిలు మాట్లాడుతూ, గ్రామాల్లో ఉపాధి లేక రైతులు సుదూర ప్రాంతాలకు వలసలువెళ్ళి ఇబ్బందులకు గురవుతున్న రైతులను ఆదుకునేందుకు పరిహారం అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ, నీచమైన పాలనకు దిగజారిన పరిస్థితి దేశ రాష్ట్ర రాజకీయాల్లో నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే దిశలో అధికారులు, ప్రతినిధులు కృషి చేసి వ్యవసాయ అభివృద్ధికి బాటలు వేయాలని విన్నవించారు. రైతులకే అన్యాయం జరుగుతుంటే సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను కలుపుకొని దశల వారిగా ఉధ్యమాలకు సన్నద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం రైతులను ఆదుకోవాలని కేంద్ర కరువు బృందానికి సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి చిన్నమంజునాథ్, పట్టణ అధ్యక్షులు భీమేష్, పట్టణ కార్యదర్శి గిరిమల్లప్ప, రైతులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన ప్రతి రైతుకు

# కరువు సహాయం అందేలా చూడండి

(మొదటిపేజీ తరువాయి)

కరువు బృందం పరిశీలించారు. అనంతరం చిన్న హుల్తి గ్రామం లో అన్ని గ్రామాల్లో నష్టపోయిన పంటల వివరాలను కరువు బృందం అధికారిణి నితి అయోగ్ సీనియర్ రీసెర్చ్ అధికారి అనురాధ బట్టన్, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిలు రైతులను అడిగి తెలుసుకున్నారు. పంటనష్టాల గురించి పంటలు ఎండిపోవడం వలన సాగు చేసిన పంటల వివరాలను సాగుకు అయినట్టువంటి ఖర్చుల వివరాలను తెలుసుకున్నారు. కరువు బృందం వద్ద పలువురు రైతుల ఆవేదనను వ్యక్తం చేశారు. పంట దెబ్బతిన్న స్థితిగతులను చూసి రైతుల నష్టాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇక్కడి రైతులకు కేంద్రం నుండి వచ్చే నష్ట పరిహారం ఖచ్చితంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కరువు బృందం సభ్యులు అసిస్టెంట్ అడ్వైజర్ డిపార్టుమెంట్ ఆఫ్ డ్రింకింగ్, వాటర్, శానిటేషన్, మినిస్ట్రీట్ ఆఫ్ జయ శక్తి అధికారి సంతోష్, వ్యవసాయ శాఖజెడిఏ వరలక్ష్మీ, ఆర్డీఓ రామలక్ష్మీ, ఏడిఏ మోహన్ విజయ కుమారి, ఏఓ వెంకటరాముడు, తహశీల్దార్ విష్ణు ప్రసాద్, ఎంపిడిఓ కవిత, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడితో శబరిమలైకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు



అయ్యప్పస్వామికి విశేషంగా పూజలు చేసిన దృశ్యం

**హొళగుంద, మేజర్‌న్యూస్ః :** 48 రోజులు నిష్టతో కఠోర దీక్షతో ఉన్న అయ్యప్ప భక్తులు బుధవారం అయ్యప్పస్వామి దేవాలయంలో ఇరుముడిని కట్టుకుని కేరళ రాష్ట్రంలో ఉన్న అయ్యప్ప దర్శనానికి బయలు దేరారు. స్వామి వారి దేవాలయంలో గణపతి, అయ్యప్ప, సుబ్రమణ్యం స్వాముల వారికి భక్తులు ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆనంతరం గురుస్వామి అయ్యప్ప భక్తులకు అయ్యప్ప నామ స్మరణంతో ఇరుముడుని కట్టారు. భక్తులకు కుటుంబ సభ్యులు,



ఇరుముడి కట్టుకున్నా అయ్యప్ప భక్తులు

బంధువర్గాలు, సన్నిహితులు కొత్త దుస్తులు, , దనం ఇచ్చి నమష్కరించారు. అనంతరం అయ్యప్ప భక్తులు శబరి మలైకు బయలు దేరడానికి విడ్కోలు పలికారు. అయ్యాప్ప స్వామి దేవాలయం భక్తులతో కిక్కరించింది. వచ్చిన భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.

# గంజహాళ్లిలో వరుస దొంగతనాలతో గ్రామస్తుల బెంబేలు

**గంజహాళ్లిలో మిరప పంటను**
**దొంగలించిన దొంగలు**
**బుధవారం నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి**
**మంగళసూత్రం అపహరణ**
**నాలుగురోజుల క్రితం 50 తులాల వెండి,**
**నగదు, బంగారు చోరీ**


బాధిత మహిళ

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంజహాళ్లి గ్రామంలో బుధవారం తెల్లవారు జామున ఈడిగ లక్ష్మన్న అనే రైతు పొలంలోని రెండు క్వింటాళ్ల మిరప పంటను గుర్తు తెలియని దొంగలు దొంగలించారు. అలాగే మరో ఏడు బస్తాలలో మిరప పంటను తీసుకొని వెలుతుండగా పొలం యజమాని గుర్తించి కేకలు వేయడంతో దొంగలు ఏడు బస్తాల మిరపను అక్కడే వదలి వేసి పారిపోయిన సంఘటన చోటు చేసుకుంది. ఈ విషయం పై పోలీసులు విచారణ చేపట్టారు.రైతు తెలిపిన సమాచారం మేరకు ఈడిగ లక్ష్మన్న తనకు ఉన్న రెండు ఎకరాలలో మిరప పంటను సాగు చేశాడు. మిరప పంటకు కూడా అరకొర గాను పండింది. పండిన 6 క్వింటాళ్ల పంటను పొలంలో ఆరబోరుసుకొని ఉండగా ఈ దొంగతనం జరిగిందని రైతు వాపోయారు. పోలీసు దొంగలను పట్టుకొని తన పంటను తనకు ఇప్పించాలని కోరారు. అలాగే బుధవారం మధ్యాహ్నం సూజాత అనే మహిళ తన ఇంటి దగ్గర నిద్రిస్తుండగా గుర్తుతెలియని దొంగలు బంగారు మంగళసూత్రంగొలుసును దొంగలించారు. అలాగే గత నాలుగు రోజుల క్రితం గ్రామంలో చిన్న అంపయ్య అనే వ్యక్తి ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో గుర్తు తెలియని


దొంగలు వదిలి పారిపోయిన మిరప సంచులు

దొంగలు వెళ్లి 50 తులాల వెండి, రూ.10 వేల నగదు. అరతులం బంగారు దొంగలించుకెళ్లారు. ఇలా గంజహాళ్లి గ్రామంలో వరస దొంగతనాలు జరగడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పోలీసులు దొంగలను పట్టుకొని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# అక్రమ సంబంధమే ..హత్యకు కారణం

**శిరువెళ్ల, మేజర్‌న్యూస్:** శిరువెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఈనెల 7వతేదీన జరిగిన హత్యకు గల కారణం అక్రమ సంబంధమేనని ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకట రామయ్య విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకట రామయ్య మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో బాల మద్దిలేటి అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన సరస్వతి ఆమె సోదరులు పొట్టిపాటి శ్రీను, పొట్టిపాటి వెంకట నారాయణ వారితో పాటు వారి మిత్రుడు తిమ్మరాజు అందరు కలిసి పతకం ప్రకారం బాల మద్దిలేటిని చంపాలని నిర్ణయించుకొని 7వతేది రాత్రి బాల మద్దిలేటిని సరస్వతి ఇంటివద్దకు రాగానే అప్పటికే పతకం ప్రకారం కాచుకొని వున్న సరస్వతి ఆమె ఇద్దరి తమ్ముళ్లతో మరియు వారి మిత్రుడులతో కలిసి బాల మద్దిలేటిని చీరతో గొంతు బిగించి ఊపిరి ఆడకుండా హతమార్చినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. గత కొద్ది సంవత్సరాల నుండి సరస్వతి అనే మహిళతో బాల మద్దిలేటి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని వీరిద్దరి మధ్య బేధాభిప్రాయాలు రావడంతో బాల మద్దిలేటిని సరస్వతి దూరంగా ఉంచాడన్న కోపంతో


డీఎస్పీ ఎదుట లొంగిపోయిన నిందితులు

బాల మద్దిలేటి తరచుగా సరస్వతిని వేధిస్తున్నాడని ఆ వేధింపులు తాళలేకనే ఈ బాల మద్దిలేటిని తమ్ముళ్లు, మిత్రునితో కలిసి ఈ హత్య తామే చేసినట్లు సరస్వతి, సరస్వతి తమ్ముళ్లు, మిత్రుడు పేర్కొన్నారు. హత్య చేసిన వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. వీరితోపాటు శిరువెళ్ల సీఐ వంశీధర్, ఎస్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్‌ఉద్యోగుల నిరవధిక సమ్మె


పోస్టల్ ఉద్యోగులు పోస్ట్ ఆఫీస్ వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని పోస్టల్ ఉద్యోగులు బుధవారం నుండి నిరోధిక సమ్మెను చేశారు. ఈ సందర్భంగా పోస్టల్ జిల్లా నాయకుల ఆదేశాల మేరకుపోస్ట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు 8 గంటల పనితోపాటు అన్ని ప్రయోజనాలను మందు చేయాలని పోస్టల్ సంఘ అధ్యక్షులు యేశావు నాయకులు శ్రీనివాసులు, మంజునాథరెడ్డి, పినాకిని రెడ్డి, షబానా బేగం, కరిష్మాలు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లను ఒప్పుకునే వరకు నిరువదిక సమ్మెను కొనసాగిస్తామన్నారు. సీనియర్ గ్రామీణ తపాలా ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీస్ అదరపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నత కల్పించాలి. గ్రామీణ తపాలా ఉద్యోగులకు గ్రూప్ ఇన్సూరెన్స్ 500000 వరకు పెంచాలి. గ్రామీణ తపాలా ఉద్యోగులకు గ్రాట్యు టి, ఐదు లక్షల పెంచాలి. గ్రామీణ తపాలా ఉద్యోగులకు మరియు కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లని ప్రభుత్వం ఒప్పుకునేంతవరకు ఈ సమ్మెను కొనసాగిస్తామని వారు తెలిపారు.




## గుండెపోటుతో వ్యక్తి మృతి..పెళ్లింట తీవ్ర విషాదం



**దేవనకొండ, మేజర్ న్యూస్ :** మండల ఫరిదిలోని కుంకనూరు గ్రామంలో పెళ్లింట పెళ్లి కొడుకు బాబాయ్ గుండె పోటుతో మృతి చెందటంతో తీవ్ర విషాదం నెలకొంది.ఉదయిస్తే నేడు ఉదయం 11 గంటలకు తలంబ్రాలు మండల కేంద్రమైన దేవనకొండ నందు లక్ష్మీ రంగ కళ్యాణ మండపంలో ఉండటంతో బుధవారం రాత్రి వరకు పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నారు.ఇందులో భాగంగానే బంధువులతో కలిసి తిరుగుతున్న సమయంలో పెళ్లి కొడుకు బాబాయ్ అయిన గోసి బద్రి (44)అనే వ్యక్తి ఒక్క సారిగా కళ్లెదుటే కుప్ప కూలి పోయాడు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెళ్లి చూసి వెంటనే 108 కు ఫోన్ చేశారు.అయితే మార్గ మధ్యంలోనే మృతి చెందినట్లు ఆస్పత్రి సిబ్బంది వెల్లడించారు.దీంతో గురువారం ఉదయం తలంబ్రాలు ఉండడంతో బంధువులతో సందడిగా ఉన్న ఆ ఇంట్లో ఒక్క క్షణంగా నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న యస్ఐ భూపాలుడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి జరిగిన విషయాన్ని తెలుసుకున్నాడు.మృతుడు భద్రికి భార్య ఇద్దరు పెళ్లి కావాల్సిన కుమార్తెలు ఉన్నారు.పెళ్లి సమయంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

## కొనసాగుతున్న గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె..!

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులువై.కృష్ణ,చాంద్‌బాషాలు డిమాండ్ చేశారు. గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పీజేసీఏ పిలుపు మేరకు ఎమ్మిగనూరులోని హెడ్


సమ్మెలో కూర్చున్న తపాలా ఉద్యోగులు

పోస్టాఫీసు వద్ద బుధవారం రెండో రోజు నిరవదిక సమ్మె చేపట్టారు. వారు మాట్లా డుతూ గ్రామీణ తపాల ఉద్యోగులకు 8 గంటలు పని కల్పించి, పెన్షన్ సహా అన్నీ ప్రయోజనాలను కల్పించాలని డిమాండ్ చేశారు. సీనియర్ జీడీఎస్ అందరికీ అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, గ్రాటుటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ 5 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిష్కరించేంత వరకు మా నిరవదిక సమ్మె కొనసాగుతుందని చెప్పారు. బసప్ప, మాద న్న , వీరేంద్ర, ముని స్వామి, బాలకృష్ణ, గణేష్, రవి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీవర్కర్స్ సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం


సమ్మెలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్లు వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు చేపడుతున్న సమ్మెకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దులేటిస్వామి మాట్లాడుతూ న్యాయమైన వీరి డిమాండ్లను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్క రించాలని, మహిళలు తలచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా న్యాయం చేస్తామని హామిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్ధన్, ఈశ్వర్, వై.శేఖర్, ఎం.శ్రావణ్‌కుమార్, నాగసుబ్బయ్య, యు.రామభూపాల్‌లు పాల్గొన్నారు.

## చోరీ కేసు నమోదు

**కర్నూలు క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంలోని బుధవార్ పేటలో నివాసం ఉంటున్న శంకరమ్మ అనే మహిళ బంగారు కొనేందుకు షరాబజార్‌కు వెళ్లగా అక్కడ ఆమె పర్సులో ఉన్న 50వేల రూపాయల నగదు దొంగతనానికి గురయ్యాయని రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 4వ తారీఖున బంగారు కొనేందుకు శంకరమ్మ స్థానిక శరాబజార్ కు 50 వేల నగదు తో వెళ్ళింది అక్కడ అప్పటికే ఉన్న కొందరు దుండగులు తన బ్యాగు ను కత్తిరించి బ్యాగులో ఉన్న డబ్బులు కాజేశారని పోలీసులకు తెలిపింది. దొంగలను పట్టుకొని తన డబ్బులు వచ్చే విధంగా తమకు న్యాయం చేయాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మహిళ ఆత్మహత్య

**కర్నూలు క్రైమ్ మేజర్ న్యూస్ :**

నగరంలోని కొత్తపేటలో నివాసం ఉంటున్న బోయ మహాలక్ష్మి అనే మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొత్తపేటలో చోటు చేసుకుంది. రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని కొత్తపేటలో నివాసముంటున్న బోయ మహా లక్ష్మి 19 సంవత్సరాలు 2022లో అబ్దుల్ గని అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. మహాలక్ష్మికి 9 నెలల ఒక పాప ఉండగా ప్రస్తుతం గర్భం దాల్చి ఉందని గత కొన్ని రోజులుగా భార్యాభర్తలు ఇద్దరు గొడవ పడుతూ ఉండేవారని, జీవితంపై విరక్తి చెంది బుధవారం తెల్లవారు జామున ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె అవ్వ వెంకట లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధికి గ్యారెంటీ

**డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** నారా చంద్రబాబునాయుడితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి గ్యారంటీ అని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బండగేరిలో ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి చిన్నసుంకయ్య ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన ధర్మారం మన్నె సుబ్బారెడ్డిని స్థానిక టిడిపి నాయకులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా, ప్రజల గోడును వినకుండా ఇష్టానుసారంగా పరిపాలన చేయడం దారుణమన్నారు. రాబోయే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కుటుంబంలోని ప్రతి పిల్లాడికి ఏడాదికి తల్లికి వందనం పథకం కింద రూ.15 వేలు అందజేస్తామని, మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని, రైతులకు ఏడాదికి రూ.20వేలు ఆర్థికసాయం అందజేయడం జరుగుతుందన్నారు. కావున రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సన్నదం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్‌ఈ.రాఘవేంద్ర, మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, మెట్టుపల్లె సుదర్శన్, గొల్ల రామ్మోహన్‌యాదవ్, నడిగడ్డ నాగేంద్ర, గండికోట పెద్ద రామాంజి, చల్ల వీరా, కొంగనపల్లె మధు, సుధాకర్ గుప్తా, ప్రిన్సిపాల్ మధుకుమార్, పూజారి శివకిషోర్, మౌళాలీరెడ్డి, పుల్లయ్య, మల్లికార్జున, బ్యాంక్ శీను, ఎస్‌కె.వలి, పోతుదొడ్డి పుల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ముక్కెళ్ళ వెంకటరాముడు, జనసేన చంద్ర, మధు, రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో ధర్మారం మన్నె సుబ్బారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న స్థానిక టిడిపి నాయకులు

సూర్య



## మాదాసి,మాదారి కురువలను ఎస్సీ జాబితాలోకి చేర్చే వరకు పోరాటం..

**మాజీ డిప్యూటీ మేయర్ మొలగవల్లి శశికళ కృష్ణ మోహన్..**
**ఉమ్మడి జిల్లాలో రెండు అసెంబ్లీ సీట్లు, ఎంపీ సీటు కేటాయించాలి..**
**సభను అడ్డుకోవడానికి ఎన్ని కుట్రలు పన్నినా ఆపలేరు..**


మాట్లాడుతున్న కురువ సంఘం నాయకురాలు శశికళ కృష్ణ మోహన్

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మాదాసి,మాదారి కురువలను ఎస్సీ జాబితాలోకి చేర్చేవరకు పోరాటం ఆగదని అందుకే ఈ నెల 24న ఆలూరు పట్టణంలో ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్‌లో కురువ మహా గర్జన సభను ఏర్పాటు చేస్తున్నామని బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ అన్నారు.బుధవారం ఆలూరులో తమ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కురువ సంఘం సాధికారత సభ్యులు పంచలింగాల నాగరాజు, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్‌లుపెద్దహరివాణందేవేంద్రప్ప,దిబ్బనకల్లు రంగన్న,కృష్ణ మోహన్,బెల్లంజయరాం,దేవేంద్రలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కురువలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని చాలా మంది సభను అడ్డుకోవడానికి కుట్రలు, కుతంత్రాలు పడుతున్నారని అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా సొంత కుల బాంధవులు మాకు పిలుపులేదని సోషల్ మీడియాలోచెబుతున్నారనిబళ్లారినుండి మేము వచ్చి ఎస్సీ రిజర్వేషన్ కోసం పోరాడుతుంటే ఇక్కడున్న కురువ సంఘం నాయకులు దూరంగా లేక వేరే ఇతర రాజకీయ పార్టీల నాయకుల ఒత్తిళ్లకు తలోగ్గుతున్నా రని ఇప్పటికైనా కురువ సంఘం సభ్యులు గుర్తించి ఐక్యమత్యం తో నడుంబిగించాలన్నారు. అలాగే ఎస్సీ కుల లిస్టులో సీరియల్ నంబర్ 31 ప్రకారం ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలన్నారు.లేని బిసి జాబితాలోని 11 నంబర్ ప్రకారం కురుబ అని బిసి సర్టిఫికెట్ ఇచ్చారని అన్నారు.ఎన్నికల ముందు సభలు పెడితే ఆయా పార్టీల నాయకుల కురువల ఓటుబ్యాంకు కోసం తమ మేనిఫెస్టోలో కురువలను ఎస్సీ జాబితాలో చేరుస్తామని ప్రకటించిన పార్టీలకు తమ మద్దతు ఉంటుందని అన్నారు.అలాగే ఉమ్మడి జిల్లాలో రెండు ఎమ్మెల్యే సీట్లు,ఎంపీ సీటు కేటాయించాలని రాష్ట్రంలో 10 అసెంబ్లీ స్థానాల్లో కురువలు గెలిచి తమ హక్కులను చట్ట సభలలో వినిపిస్తామన్నారు.కురువలను ఓటు బ్యాంకుగా వాడుకున్న పార్టీలు ఇప్పుడు జిల్లాలో 6లక్షల ఓటర్లు ఉన్న తమకు రెండు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.కురువలను గతంలో జడ్పిటిసి,ఎంపీపీ పదవులకే పరిమితం చేశారని ఎమ్మెల్యేలుగా పనికిరామా అని ప్రశ్నించారు. ఇప్పటి కయినా కురువ కుల బాంధవులు తమ స్వప్రయోజనాలు వీడి ఏ పార్టీలో ఉన్నా కురువ మహా గర్జనకు తరలి రావాలని పిలుపునిచ్చారు.కురువ సంఘం నాయకులు దర్గన్న,పరమేష్,పెద్దయ్య, తిమ్మప్ప, యల్లప్ప,రఘు,లక్ష్మన్న, సుంకన్న, వీరేష్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగుల నానిని కలిసిన కేసీ కెనాల్ రైతులు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల నానిని బుధవారం కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు ఆయనకార్యాలయంలో కలిశారు.కేసి కెనాల్ కింద చివరి ఆయకట్టు వరకు ఇంకా ఒక తడి నీరు అవసరం ఉంటుందని నీటిని విడుదల చేయాల్సిందిగా ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి జలవనరుల శాఖ రాష్ట్ర సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ముచ్చుమర్రి వద్ద మూడు మోటర్లు నడుస్తున్నాయని ఒక మోటారు పంపు మరమ్మత్తులో ఉందని దానిని మరమ్మత్తు చేయించాక నీటిని కేసుకి నాలుగో వదలడం జరుగుతుందన్నారు. 1000 క్యూసెక్కుల నీటిని కేసీ కెనాల్ ఆయకట్టుకు వదలడం జరుగుతుందన్నారు. చివరి ఆయకట్టు వరకు మొత్తం 1000 క్యూసెక్కుల నీటిని త్వరలోనే విడుదల చేస్తామని వివరించారు. పోరాబంది ప్రకారం చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని కేసీ కెనాల్ అధికారులకు ఎమ్మెల్యే గంగుల నాని ఆదేశించారు. తాము వచ్చినా వెంటనే స్పందించి కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరు వదిలేలా చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే నానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.


రైతులు ఎమ్మెల్యే ను కలిసిన దృశ్యం

## గిడ్డాంజనేయ స్వామి రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే


పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలంలోని పార్లపల్లి గ్రామంలో శ్రీ గిడ్డాంజనేయ స్వామి రథోత్సవంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి పాల్గొనిశివాలయంలో,పెద్దమ్మవ్వ గుడిలో,రథోత్సవానికి ప్రత్యేక ప్రత్యేక పూజలు చేశారు. ప్రజాలందరూ సుఖంగా సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండే విధంగా చల్లగా ఉండాలని కోరారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు పార్లపల్లి మల్లికార్జున తోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి గొర్రెల పెంపకందారుల సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం


ఏకగ్రీవంగా ఎన్నికైన కురువ రాజశేఖర్

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని బుధవారం స్థానిక పశువైద్యశాలలో నిర్వహించిన వెల్దుర్తి శ్రీ బ్రహ్మగుండేశ్వర ప్రాథమిక గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారిణి, పుశువైద్యాధికారిణి డాక్టర్‌స్వాతి తెలిపారు. బుధవారం నిర్వహించిన గొర్రెలు, మేకల పెంపకందారుల సొసైటి ఎన్నికలలో అధ్యక్షుడిగా కురువ రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా సిఎం మల్లికార్జునలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అలాగే సభ్యులుగా వెల్దుర్తికి చెందిన ఎంకె.శ్రీనివాసులు, కె.జయన్న, బి.రామకృష్ణ, యాదరాళ్ళకు చెందిన గొల్ల పెద్ద లింగమూర్తి, రత్నపల్లెకు చెందిన సిఎం రవికుమార్, వై.దామోదర్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిణీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 251 మంది సభ్యులున్న సొసైటీలో మరణించిన వారు పోగా 200 మందిలో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికకు 76 మంది ఆమోదించినట్లు తెలిపారు. ఎన్నికైన వారికి ధృవీకరణ పత్రాలను అందించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సంఘం సభ్యులు పూలమాలలతో సత్కరించి, తమ అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా నూతన అద్యక్షుడు కురువ రాజశేఖర్ మాట్లాడుతూ తనను అధ్యక్షుడగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల సంఘం సభ్యులకు, ముఖ్యమంగా పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, వైకాపా రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి మండల అధ్యక్షుడు బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, బ్రహ్మగుండం దేవస్థానం చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి, రాష్ట్ర మాదాసి కురువ సంఘం అధ్యక్షులు డిష్ శివకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

## ప్రజా ప్రభుత్వం రాబోతుంది..

**చాగలమరి,మేజర్ న్యూస్ :** 2024లో ప్రజలు మెచ్చిన ప్రజా ప్రభుత్వం రాబోతుందని టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష తెలిపారు.బుధవారం ఆయన మాజీ మంత్రివర్యులు భూమా అఖిలప్రియ ఆదేశాలతో స్థానిక కోట గడ్డ కాలనీలోని 223బూతులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం అన్ని విషయాల్లో విఫలమైందన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను విస్మరించి కేవలం ఆర్భాటాలు తప్ప ఆచరణ చేయడం లేదన్నారు. ప్రజలను విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు షేక్ కాలేగాల బీబీ, క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా అజీమ్ , తెలుగు యువత అధ్యక్షులు మద్దూరు మహబూబ్ లాల్, పట్టణ ఉపాధ్యక్షులు ముల్లాషాబులు,ప్రచారకార్యదర్శి ముల్లాగాఫార్,రియాజ్,జహీర్,షబ్బీర్‌లు పాల్గొన్నారు.


పత్రాలను అందజేస్తున్న టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం – మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారంనాడు బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా చెర్లోకొత్తూరు, క్రి ష్ణగిరి గ్రామాల్లో ఆయన పర్యటించి చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో జరిగిందని గత నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో మరోసారి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెర్లోకొత్తూరు , క్రిష్ణగిరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

## దక్షిణమూర్తి దేవాలయంలో ఘనంగా దీపోత్సవం


దీపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** స్థానిక కోటా విధిలో ఉన్న దక్షిణ మూర్తి దేవాలయంలో బుధవారం పాడ్యామి సందర్భంగా కార్తీక దీపోత్సవ కార్యాక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. దక్షిణ మూర్తి స్వామికి ప్రత్యేకంగా పూజలు చేసి ఆకుల ఆలంకరణ చేశారు.దేవాలయంలో ఏర్పాటు చేసిన వివిధ ఆకృతిలో దీపాలను భక్తులు వెలగించారు.దీపాల కాంతులతో దేవాలయం శోభిల్లింది.భక్తులు అధిక సంఖ్యలొ పాల్గొన్నారు.

## నవరత్నాల లబ్ధిదారులే సాక్ష్యం- ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

**- పెద్దమర్రివీడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వయంగా రూపకల్పన చేసి, అమలు చేసిన నవరత్నాలను పొందుతున్న లబ్దిదారులే ప్రభుత్వ అద్భుత పాలనకు సాక్ష్యాలుగా నిలిచారని నియోజకవర్గ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి చెప్పారు. బుధవారం సాయంత్రం మండలంలోని పెద్దమరివీడు గ్రామంలో మూడవ రోజు అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వం నుంచి వారు పొందిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మత,వర్గవిభేదాలు, రాజకీయాలకు తావులేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. అర్హతే. ప్రామాణికంగా సంక్షేమ లబ్ధి చేకూర్చడంపై ప్రజలు ప్రభుత్వంపై విశ్వసం, నమ్మకంతో ఉన్నారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో తిరుగులేని ఆదరణ సంపాదించుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో అంతులేని నమ్మకం కుదిరిందన్నారు. ప్రజారంజక పరిపాలన కొనసాగించేందుకు వచ్చే ఎన్నికల్లో సీఎంగా మరలా ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రఫీక్, వైఎస్సార్సీపీ నాయకులు బందెనవాజ్, మన్సూర్, నరసన్న ఆచారి, శంకర్ రెడ్డి, నాగేష్, లోకేష్, క్రిష్ణగౌడ్, నరసింహుడు, గజేంద్ర, దరగల రఫీ పాల్గొన్నారు.


పెద్దమరివీడులో సంక్షేమ పథకాల గూర్చి వివరిస్తున్న ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

## తవ్వకాలలో బయటపడిన రాతి విగ్రహాలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని క్రిందిగేరి శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం నందు నూతన ధ్వజ స్తంభం ఏర్పాటు కోసం బుధవారం గుంతను తవ్వుతుండగా రాతి విగ్రహాలు బయటపడటం జరిగింది. ఈ సందర్భంగా తవ్వకాలలో రెండు నంది విగ్రహాలు, ఒక కుమారస్వామి విగ్రహం, ఒక గణపతి విగ్రహం బయటపడ్డాయి. రాతివిగ్రహాలను చూసేందుకు స్థానిక ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు.


తవ్వకాలలో బయటపడిన రాతి విగ్రహాలు

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం.. భూమా అఖిలప్రియ


భవిష్యత్తు గారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు తోనే సాధ్యమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం మండలంలోని ఎస్ లింగ దిన్నె గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గడపగడపకు వెళ్లి తెదేపా జనసేన ఉమ్మడి మేనిఫెస్టో తో భవిష్యత్తు గ్యారంటీని గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని చేతగాని పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా వైకాపాను గద్దె దింపుదామని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ను అప్పుల కోపంగా మార్చిన ఘనత వైయస్ జగన్ దే అని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంపల్లె వెంకటేశ్వర్లు, మోహన్, మాజీ జెడ్పిటిసి చాంద్ భాష, కాంట్రాక్టర్ నన్నేబై గారి జిలాన్, మర్రిపల్లె పాపిరెడ్డి, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** అంగన్‌వాడీల న్యాయపరమైన డిమాండ్ సాధన కోసం బనగానపల్లె పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద చేస్తున్న అంగన్‌వాడీల నిరవధిక దీక్షకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తన మద్దతును తెలిపారు. అంగన్‌వాడీల న్యాయపరమైన డిమాండ్‌లను తీర్చాల్సిన అవసరం ప్రభుత్వంపైన ఎంతైనా ఉందని వీరిని ప్రభుత్వం నెరవేర్చాలని తెలిపారు. ఇందుకు సంబంధించిన వినతిపత్రాన్ని మాజీ ఎమ్మెల్యేకు అందజేశారు.


మాజీ ఎమ్మెల్యే బీసీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## రోడ్డు నీటి సరఫరాను ప్రారంభించిన ఎమ్మెల్యే తొగురు ఆర్థర్


సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని జూటూరు గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆర్థర్ ప్రారంభించారు గడప గడపకు మన ప్రభుత్వం ధర మంజూరైన 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు గ్రామీణ నీటి సరఫరా కోసం4.60 లక్షలతో ఏర్పాటుచేసి పైప్ లైన్లను బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులకు డబ్బులు కేటాయిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రత్న రాధిక,ఎంపీ డీవో గోపికృష్ణ , పంచాయతీరాజ్ డిఈ.దనిబాబు, ఎఈ రాఘవేంద్రప్రసాద్,ఏవో పనీశ్వర్ రెడ్డి,సర్పంచ్ నాయిని సావిత్రమ్మ, ఎంపీపీ తొగురు సరోజినీ వర్ధినియా, వైస్ ఎంపీపీ బం ఢ్లమూరి వెంకటేశ్వర్లు, సర్పంచులు రామస్వామి ,మాణిక్యమ్మ, మౌలాలి కోట్ల చంద్ర రెడ్డి నాయకులు మధుసూదన్ రావు, మద్దిలేటి, ఉపేంద్ర, రామస్వామి,బాలీశ్వర్ రెడ్డి కో ఆప్షన్ నెంబర్ ముర్తుజాఅలి షేక్షావలి బాలీశ్వర్ రెడ్డి, మురహరి రాజన్న, హైదరాల్లు పాల్గొన్నారు.

## వైయస్.జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం


వైకాపా జెండాను ఆవిష్కరిస్తున్న వైకాపా నాయకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** రాబోయే 2024 ఎన్నికలలో సంక్షేమసారధి, అభివృద్ధి ప్రధాత వైయస్. జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకొని మెరుగైన అభివృద్ధికి అండగా నిలుద్దామని రామళ్లకోట గ్రామ వైకాపా నాయకులు మాధవస్వామి, రాధాకృష్ణారెడ్డి, బిటి. నాయుడులు అన్నారు. బుధవారం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ నాలుగున్నర కాలంలో వైకాపా ప్రభుత్వం చేపట్టిన,అమలు చేసిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో వైకాపా జెండాను ఆవిష్కరించారు. గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం కొరకు ఆడుదాం ఆంధ్ర

**డోన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా యువతలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడం జరుగుతుందని ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపిపి కార్యాలయం నందు ఎంపిడిఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులకు క్రీడా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 21వ తేది నుండి 2024 జనవరి 26 వ తేది వరకు ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కింద యువతకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడలలో నైపుణ్యం, ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


క్రీడా కిట్లనుఅందిస్తున్న ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి

## పేద ప్రజల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం - మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి

**మిడ్తూరు, మేజర్‌న్యూస్:** మిడ్తూరు మండలంలోని ఐ పాలెం గ్రామంలో బాబూ షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డిలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయడానికి ప్రజలంతా సిద్ధంగా వుండి అచారక వైసీపి ప్రభుత్వాన్ని కూకటి వ్రేళ్లతో సహా పెకిలించాలని కాతా రమేష్ రెడ్డి అన్నారు. మీ భవిష్యత్తుకు బాబూ గ్యారంటీ అంటూ భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు చంద్రబాబు షూరిటీ ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. అనంతరం కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారంటీపై సూపర్ సిక్స్ పథకాలను మినీ మానిఫెస్టో గురించి గడప గడపకు వెళ్లి ప్రజలకు కరపత్రాలు ఇచ్చి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ 5కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు తప్పనిసరిగా వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించుకోవడం ఎంతో అవసరముందని బాబును గెలిపించుకుంటే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, భూపాల్ రెడ్డి,


ఇంటింటికి పథకాలు వివరిస్తున్న మండల కన్వీనర్ కాతా, మాండ్ర

శ్రీనివాస్ రెడ్డి, వడ్డె రవీంద్ర, ఎం.వెంకటేశ్వర్లు, కురువ వెంకటేశ్వర్లు, శివకుమార్, వెంకటయ్య, ఐటీడీపీ కన్వీనర్ ఇంతియాజ్ బాష, మద్దిలేటి, ఎస్.మాలిక్, శివమూర్తి, తదితర టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురికి కూపంగా మారిన అవుకు-అభివృద్ధి ఎక్కడ..?


సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**అవుకుమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన అవుకులో గానీ మండలంలోని పలు గ్రామాలు కూడా మురికి కూపాలుగా మారాయని కేవలం అరకొర మాత్రమే పనులు చేసి దానిని అభివృద్ధి కింద వైకాపా నాయకులు చెబుతున్నారని బనగానపల్లె మాజీ శాసన సభ్యుడు బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆయన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం కింద మండల కేంద్రమైన అవుకులో బుధవారం సాయంత్రం గడప గడపకు తిరిగారు. గ్రామంలోకి వస్తూనే పురాతనమైన శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో కోటవీధి, బి.ఎస్.ఎన్.ఎల్ టవర్ ప్రాంతం తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన పథకాలపట్ల వారికి అవగాహన కల్పించారు. ప్రస్తుత ప్రభుత్వంలో కంటే మెరుగైన పథకాలను తమ ప్రభుత్వంలో ఇస్తామని అందువల్ల తప్పకుండా తమను ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీకేటి పట్టాల పంపిణీలో కూడా పలు అవకతవకలు చోటుచేసుకున్నాయని ఎక్కువ మంది అనర్హులకే పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నాయని అన్నారు. తాను అభివృద్ధి నిరోధకుని కానని అభివృద్ధి ఎక్కడ జరిగినా సహకరిస్తానని అన్నారు. ఎన్నికల ముందు హడావుడిగా కార్యక్రమాలపాలపు నిర్వహించడం ఏంటని నాలుగున్నర సంవత్సరాలుగా ఏమి చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఐ.వి పక్కీర్‌రెడ్డి, సుగాలి వెంకటరమణా నాయక్, దంతెల రమణ, మండల క్లస్టర్ ఇంచార్జి అరుణ్ కుమార్ నాయక్, ఎస్. వెంకట రాముడు నాయక్, తిరుమల నాయక్, రాజు, షేక్షావలి, బోయ జగన్, సుబ్బయ్య, ఓబులేసు, సూరి, మహేష్, తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ..!

**ఈ ప్రభుత్వానికి పేద ప్రజల కష్టాలు తెలియడం లేదు**
**వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటు ద్వారా బుద్ది చెప్పాలి**
**భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీవీ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని, ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో వైసీపీ నుంచి ఎమ్మెల్యేలు ఒకొక్కరుగా జారుకుంటున్నారని,ఇక ఆ పార్టీ పని అయిపోయిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 15,16 వార్డుల్లో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు గ్యారెంటీ బాండ్ పేపర్లను పంపిణీ చేశారు. అనంతరం సభలో బీవీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి దోచుకోవడంలో ఉన్నంత శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధిపై లేదని విమర్శించారు. నిత్యవసర ధరలు, విద్యుత్, బస్సు చార్జీలు తదితర వాటిని అమాంతంగా పెంచేసి ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతోపాటు, 3 గ్యాస్ సిలిండర్లను కూడా అందిస్తామన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధరలు కూడా కల్పిస్తామన్నారు. వచ్చే


భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బివి

ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎమ్మిగనూరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేశానని, తాగునీటి కొరకు పట్టణానికి జిడిపి ద్వారా 144 కోట్లతో ప్రాజెక్టును తీసుకొస్తే స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి ఎక్కడ పేరు వస్తుందోనని ఆ పనులను ఆపి వేశారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. నియోజకవర్గం పరిశీలకులుశ్రీనివాసులు, టీడీపీ నాయకులు దాదా సాహెబ్, కలీముల్లా, కామర్తి మహేష్, జిలాన్ పాల్గొన్నారు.

## యువత టిడిపికి మద్దతివ్వడం సంతోషకరం

**టిడిపి కర్నూలు ఇంచార్జ్ టి.జి భరత్**

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు నగరంలోని యువకులు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వడం సంతోషకరమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని4,5వార్డులకు చెందినయువకులు టిడిపి నగర మహిళా విభాగం అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.టిజి భరత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తు టిడిపితో ముడిపడి ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిస్తే ఊహించని విధంగా ఉద్యోగావకాశాలు వస్తాయని వివ రించారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని చెప్పారు. ప్రజల్లో యువత చైతన్యం తీసుకురావాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో రాజేష్, అరవింద్, అబ్బాస్, లోకేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బూత్ ఇంచార్జి అనిల్, టిడిపి నాయకురాళ్లు విజయలక్ష్మి, లలితమ్మ, అసెంబ్లీ నియోజకవర్గం మహిళా కమిటీ అధ్యక్షురాలు మారుతీ శర్మ, ఉపాధ్యక్షురాలు సౌభాగ్యమ్మ, పాల్గొన్నారు.



## రాగమయూరిలో గడపగడపకు మన ప్రభుత్వం


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నన్నూరు గ్రామ సమీపంలో ఉన్న రాగమయూరి కాలనీలో బుధవారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. కాలనీ ప్రజలు తాగునీటి సమస్య, రోడ్డు సౌకర్యం, అంగన్‌శాడి కేంద్రం నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని శ్రీవీరాంజనేయస్వామి దేవాలయంలో బుధవారం దీక్ష స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, తులసమ్మ, అనిల్‌కుమార్ రెడ్డి, అనితమ్మ, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## రెండవరోజు కొనసాగిన ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** తమ సమస్యల పరిష్కారం కోసం నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టిన ధర్నా బుధవారం 2వ రోజుకు చేరుకున్నాయి. రాష్ట్ర కార్యవర్గ ఇస్మాయిల్ హాజరై మాట్లాడారు. ఆర్‌పిఎస్ 2017 అప్పీళ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. చాలాకాలంగా పెండింగ్‌లో అప్పీళ్లను పరిష్కరించాలన్నారు. అన్ని రకాల అలవెన్సులను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయుడు, వలి, రంగన్న, ఫకృద్దీన్, గ్యారేజీ కార్యదర్శులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## జీవో 512ని వెంటనే రద్దు చేయాలి



దీక్షలో కూర్చున్న న్యాయవాదులు

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 512ని వెంటనే రద్దు చేయాలని కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు కోరారు. నగరంలోని ధర్నా చౌక్‌లో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో వల్ల చిన్న, సన్నకారు రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. కోర్టుకు ఉన్న అధికారాన్ని కాదని ఓ అధికారికి అధికారం ఇవ్వడం వల్ల అక్రమాలు జరిగే అవకాశంందన్నారు. వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం జిల్లాలోని రైతుల సంఘాలతో నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణ్‌నాయుడు, కార్యదర్శి చక్రపాణి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు పంట రుణాలు అందిస్తాం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉప్పర్లపల్లి సొసైటీలో కౌలు రైతుకలు పంట రుణాలు అందిస్తామని సొసైటీ ఛైర్మన్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో కౌలుకు సాగు చేసే రైతులు రెవెన్యూ అధికారులు జారీ చేసిన కౌలు పత్రంతో పంట రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి పంట రుణాలు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈవో గిడ్డయ్య, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, సిబ్బంది సురేంద్ర, గిరేంద్ర పాల్గొన్నారు.

### కరువు మండలంగా ప్రకటించాలని

## కేంద్ర కరువు పరిశీలన బృందాన్ని అడ్డుకున్న రైతులు


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ బుధవారం కేంద్ర కరువు పరిశీలన బృందాన్ని జొన్నగిరి గ్రామం వద్ద తుగ్గలి మండల రైతులు అడ్డుకున్నారు. జిల్లావ్యాప్తంగా తుగ్గలి, కర్నూలు అర్బన్ మండలాలు మినహా మిగిలిన అన్ని మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. దీంతో కేంద్ర కరువు పరిశీలన బృందం అనంతపురం జిల్లా నుంచి కర్నూలు జిల్లాలో కరువు పరిస్థితులను పరిశీలించేందుకు జొన్నగిరి మీదుగా కర్నూలు జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో రైతులు కేంద్ర కరువు పరిశీలన బృందాన్ని అడ్డుకున్నారు. తుగ్గలి మండలంలో వర్షాలు సక్రమంగా కురవకపోడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పంటల సాగు కోసం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాలేదని, అందువల్ల తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాఎలని కోరారు. అనంతరం కరువు బృందానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు, టీడీపీ నాయకులు కొట్టాల వెంకటరామచౌదరి, లక్ష్మణస్వామి, రవియాదవ్, సంగాల క్రిష్ణ, చెన్నంపల్లి సంజీవ, సత్తార్, అమీనాబాద్ మధు, రాంపురం మల్లయ్య, సీపీఐ, రైతు సంఘం నాయకులు ఉమాపతి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ఆక్రందనా పట్టదా..



అంగన్‌వాడీలకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న ఎన్‌ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** జగన్ తన చేతగాని పాలనతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను సర్వనాశనం చేశాడని నంద్యాల అసెంబ్లీ ఇన్‌చార్జి ఎన్‌ఎండి ఫరూక తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు దిగారని దీనిలో భాగంగా నంద్యాల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ అంగన్‌వాడీల ఆక్రందన పట్టదా అంటూ సీఎం జగన్‌ను నిలదీశారు. 2019 ఎన్నికలకు ముందు ఓట్ల కోసం తెలంగాణా రాష్ట్రం కంటే అదనంగా అంగన్‌వాడీలకు జీతం ఇస్తానని చెప్పిన సైకో జగన్ ఇప్పుడేమో మాట మార్చారని విమర్శించారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.4వేల జీతాన్ని రూ.10,500లు చేసిన ఘనత చంద్రబాబుదేనని ఐదేళ్ళ పాలనలో జగన్ కేవలం వెయ్యి రూపాయలు పెంచి చేతులు దులుపుకున్నారని తెలిపారు. అంగన్‌వాడీల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తూ 8నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు కూడా చెల్లించకపోవడం దారుణమన్నారు. మరోవైపు అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా వైసీపీ ప్రభుత్వం వారిని దారుణంగా మోసగిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని లేనిపక్షంలో వారికి సంక్షేమ పథకాలు అయినా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెరాజశేఖర్, విశ్వనాథరెడ్డి, మిద్దె హుశేని, విజయగౌరీ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.59,34లక్షలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఆలయంలోని అభిషేక మండపంలో ఉభయ దేవాలయంలలోని హుండీల లెక్కింపు నిర్వహించగా రూ.59,34,123లు ఆదాయం లభించినట్లు ఈఓ తెలిపారు. 43 రోజులపాటు ఆలయంలోని దేవాలయంలలో హుండీల ద్వారా భక్తులు సమర్పించిన కానుకలను రూ.58,35,572లుగాను, అన్నదానం హుండీ ద్వారా రూ.69,050లు, గో సంరక్షణ హుండీ ద్వారా రూ.29,501లు వచ్చాయని మొత్తం కలిపి రూ.59,34లక్షలు వచ్చినట్లు తెలిపారు. అలాగే యుఎస్‌ఏ 50డాలర్ 1 వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు, నంద్యాల డివిజన్ ఇన్స్‌పెక్టర్ శశికుమార్, ఏఈఓ వై.మధు, పర్యవే క్షకులు వెంకటేశ్వర్లు, ఇన్స్‌పెక్టర్లు నాగభూషణం, చంద్రశేఖర్ రెడ్డి, పలు గ్రామాల నుండి వచ్చిన భ్రమరాంబిక సేవా కమిటి సేవకులు, తిరుమల బాలాజీ సేవా సమితి సేవకులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యానికి జగన్ ప్రాధాన్యం


ఆదర్శ పాఠశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు విద్య, వైద్యం అందించడానికి ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆరోగ్య కేంద్రాన్ని, ఆదర్శ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో సీఎం వైఎస్ జగన్ విద్య, వైద్యంకు అధిక నిధులు కేటాయించారన్నారు. సిబ్బంది సక్రమంగా విధులకు హాజరవుతున్నారా లేదా అని హాజరు పట్టికను పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఆధునాతన పరికరాలను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అద్దుగల రాజశేఖర్‌రెడ్డి, లాయర్ ప్రభాకర్, షాకీర్, జయన్న, ఏకాంబరం, కౌలుట్ల, మధు, వెంకటేశ్వర్లు, దయాకర్, వర్కూరు తోటయ్య, పూలకుమారి గోపాల్, కళ్ళపరి స్టాలిన్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సమ్మెకు మద్దతునిచ్చిన మండల టీడీపీ నాయకులు
- రెండవ రోజు అంగన్‌వాడీ కార్యకలాపాలు బంద్


అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతున్న టీడీపీ నాయకులు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడి అక్కా, చెల్లెమ్మలకు పక్క రాష్ట్రం తెలంగాణ కంటే అధనంగా వేతనాలు పెంచుతామని సీఎం జగన్ ఇచ్చిన హామీ రాతలుగానే మిగిలి పోయాయని శ్రీశైలం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, మైనార్టీ నాయకులు జాకీర్ ఖాన్‌లు తెలిపారు. మండల వ్యాప్తంగా రెండవ రోజు జరుగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు మండల టీడీపీ నాయకులు తమ మద్ధతును తెలిపాయి. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మెలో వారు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా అంగన్‌వాడీలకు సీఎం జగన్ మోసం చేస్తున్నాడని వారికి కనీస ఉద్యోగ భద్రత కూడా కల్పించడం లేదని తెలిపారు. 2017 నుండి పెండింగ్‌లో వున్న టీఏ, డీఏలను ఇవ్వకపోగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటి అమలు చేయాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం టీడీపీ పార్టీ సంపూర్ణ మద్ధతు తెలుపుతుందని వారు తెలిపారు. అనంతరం అంగన్‌వాడి కార్యకర్తల సభ్యులు రమణమ్మ, శ్యామలమ్మ, వసంత, ఆనందమ్మలు మాట్లాడుతూ అంగన్‌వాడి కార్యకర్తలకు కనీస వేతనంగా రూ.25వేలు ఇవ్వాలని కోరారు. గర్భిణీ, బాలింతలకు, చిన్న పిల్లలకు అనేక సేవలు అందిస్తున్నామని 48 సంవత్సరాలుగా తమకు ఉద్యోగ భద్రత లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. వివిధ రకాల మొబైల్ అప్లికేషన్ల పేరుతో పనిభారం పెంచారని రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారం చేసేవరకు సమ్మె కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, నందయ్య, కోడి కొత్తూరయ్య, అంజాద్ అలి, బందా కొత్తూరయ్య, అంజత్ ఖాన్, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గార్గేయపురం రాజధానిగా కాటమరాజు పాలన

- గ్రామంలోని ఆలయాలను సందర్శించి పరిశీలించిన గో పోషకులు రామకృష్ణ స్వామి
- బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన స్వామి



**కల్లూరు మేజర్ న్యూస్ :** కాటమరాజు 1232 నుంచి 1282 వరకు ఆంధ్ర ప్రదేశ్ లోని కొంత భూభాగాన్ని సొంతం చేసుకుని పరిపాలన సాగించారని గో పోషకులు రామకృష్ణ స్వామి తెలిపారు. కర్నూల్ నగరంలోని బీసీ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గో పోషకులు రామకృష్ణ స్వామి మాట్లాడుతూ చారిత్రక నిర్మాణాలు జ్ఞాన సంపదలని జాతి సంపదలని అన్నారు. కర్నూలు వచ్చిన సందర్భంగా వారు నగర సమీపంలోని గార్గేయపురం గ్రామంలో సందర్శించారు అక్కడ కాటమరాజు కాలం నాటి ఆలయాలను కొన్ని ప్రాంతాలను పరిశీలించారు అనంతరం వాటి చారిత్రాత్మక విషయాలను తాళపత్ర గ్రంధాలలో పొందుపరిచిన అంశాలను పరిశీలించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను వివరించారు కాటమరాజు ఏడు రాజధానులను ఏర్పాటు చేసుకుని పరిపాలన సాగించారని తెలిపారు. అందులో ఏడవ రాజధానిగా గార్గేయపురం ఉండేదని తాళపత్ర గ్రంథాల ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు. జాతి అభివృద్ధికి మానవజాతి జ్ఞానసంపదకు చరిత్ర అధ్యయనం మూలమని చారిత్రక విజ్ఞానం సమాజానికి మేలు జరుగుతుందని జ్ఞానం కలుగుతుందని అన్నారు. 12వ శతాబ్దంలో కాటమరాజు పాలనలో గో సంరక్షణకు వాటి పునరుత్పత్తికి కృషి చేశారని అన్నారు. కాటమరాజు రాజ్యపాలన చేస్తూనే వేలాది గోవులను రక్షిస్తూ కాపాడారని అన్నారు. పాలనలో భాగంగా కాటమరాజు ఏడు రాజధానులు నిర్మించుకొని పాలన చేశారని, శాసనాలలో, తాళ్లపత్ర గ్రంథాల ద్వారా చెప్పబడింది అన్నారు ఏడు రాజధానులలో ఎలమంచిలి, అన్నవరం, బెజవాడ, గంగ దొనకొండ, కనిగిరి, తెలంగాణలోని ఊర్లకొండ( సూర్యాపేట) అలాగే కర్నూలు సమీపంలోని గార్గేయపురం అని అన్నారు. గార్గేయపురం దగ్గరలో ఉన్న కొండపై శివాలయం నిర్మించి, ఆ కొండపై కాటమరాజు విగ్రహం కూడా ఉందని ,రాతిపై చెక్కిన శాసనాలు నేటికీ ఉన్నాయని అన్నారు. ఈ పరిసర ప్రాంతంలో వందల ఎకరాలు ఉన్నాయని, అవి నేడు అన్యాక్రాంతమైనట్లు కనబడుతుంది అని అన్నారు. కాటమరాజు గొప్పదనం ఈరోజు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఏడు మచ్చులు కలిగిన ఒంగోలు జాతి పశుసంపద ఆవులు ఎద్దులు వారి కృషి ఫలితమే అని రామకృష్ణ స్వామి అన్నారు. కర్నూలు సమీపంలోని గార్గేయపురం లో ఉన్న ఆలయాన్ని దానికి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, అలాగే ప్రజలదని అన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తూ, కాటమరాజు స్ఫూర్తి కేంద్రంగా అభివృద్ధి చేయాలని, జ్ఞాన సంపద కొరకు గ్రంథాలయాన్ని నిర్మించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శేష పని, గార్గేయపురం అజయ్ కుమార్ అయ్యన్న యాదవ్, సింధు నాగేశ్వరావు యాదవ్, వరుణ్ కుమార్ యాదవ్, బలరాం దేగ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యం : టిడిపి



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ప్రతి కార్యకర్త నాయకుడు తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య ,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షవాలి చౌదరి అన్నారు. నగర పంచాయతీ 14 వార్డు డ్రైవర్స్ కాలనీ నందు బాబు షఉరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం స్థానిక నాయకులు మేకల నాగరాజు, రూబిన్, రాంగోపాల్, బూత్ ఇంచార్జ్ కానాల అంజి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదళిత గిరిజన మైనార్టీ వర్గాల వారికి ఉన్నత పదవులు ఇచ్చి వారికి సముచిత స్థానం కల్పించిన పార్టీ టిడిపి , అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. టిడిపిప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయక్ జావాజీ వెంకటేశ్వర్లు, మాదినేని నారాయణస్వామి వంశీకృష్ణ, కనపకుంట మధుసూదన్ రెడ్డి, వినయ్ చౌదరి కంది కాయల అరుణ్ కుమార్, ఎస్వి సుబ్బారెడ్డి, మురళి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కాటసాని ఉమా మహేశ్వరమ్మ జన్మదిన వేడుకలు



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పాణ్యం ఎమ్మెల్యే వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి సతీమణి కాటసాని ఉమామమహేశ్వరమ్మ జన్మదినం వేడుకలు వారి స్వగృహంలో బుధవారం ఘనం గా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు. కాటసాని ఉమా మహేశ్వరమ్మ చేత కేక్ కట్ చేయించి, పుష్ప గుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తాం

## – సమ్మెకు మద్దతు తెలిపిన న్యాయవాదులు, టిడిపి నాయకులు



అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతున్న టిడిపి నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వేతనాలు పెంచాలని లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని ఎపి అంగన్వాడి యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మిదేవి, ప్రమీలమ్మ, సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్‌నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్‌లు అన్నారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు గోవింద రెడ్డి, గిరిరాజు, నాగూర్‌ఖాన్, వేణు, అబ్దుల్లాపురం బాష, న్యాయవాదులు సుదర్శన్, ప్రసాద్, రసూల్, నూర్‌అహ్‌హద్‌లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయాకులు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తు , హెల్పర్లకు ప్రమోషన్‌కు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రమోషన్‌లలో రాజకీయం జోక్యం లేకుండా అర్హులైన వారికి ఇవ్వాలని, వేత నంతో కూడిన మెడికల్ లీవ్‌లు ఇవ్వాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చే యాలన్నారు. 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న టిఎ బిల్లులను వెంటనే చెల్లించాలని , లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అధికారంలోకి వస్తే అంగవాడీ సమస్యలు పరిష్కరించి వారి సంక్షేమానికి పెద్దపీఠ వేస్తామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని, ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు , హెల్పర్లు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ అంబాసిడర్లకు ఆహ్వానం



ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ అంబాసిడర్లకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లాలోని అంతర్జాతీయస్థాయి, జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడాకారులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తన చాంబర్‌లో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ఎస్‌కె హర్షద్ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనగా ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్, ఐస్ స్కేటింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు. నంద్యాల జిల్లా స్పోర్ట్స్ బ్రాండ్ అంబాసిడర్ అందరూ ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌లో అతిథులుగా వ్యవహరించనున్నారు. భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామ సచివాలయం స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఆడుదాం ఆంధ్ర పోటీలను క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడాంశాలలో నిర్వహించనున్నారు.

# ఆదర్శ కండక్టర్లు, డ్రైవర్లకు అభినందన సభ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల ఆర్టీసీ డిపోలో కండక్టర్లు, డ్రైవర్లు అత్యధిక ప్రతిభ కనబరిచిన సిబ్బందిని బుధవారం ఆర్టీసి డిపో గ్యారెజీలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యధిక ఆదాయం తెచ్చిన పది మంది కండక్టర్లను, డ్రైవర్లను అభినందిస్తూ ప్రసంసా పత్రాలతో పాటు ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మద్దిలేటి నాయుడు, స్టేషన్ మేనేజర్ తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. ప్రశంసా పత్రాలను అందుకున్న కండక్టర్లు రాయుడు, శేషన్న, రామయ్య, మల్లికార్జున, రాజులు, డ్రైవర్లు నాగన్న, ఎస్‌కె వలి, శేఖర్, ప్రసాద్, భాస్కర్‌లకు డిపో మేనేజర్, తదితరులు అభినందించారు. ఇలాగే ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

# ఏ.కోడూరులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



డ్రోన్‌ల వినియోగం గురించి తెలుపుతున్న పీడీ, వ్యవసాయ అధికారి

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఏ.కోడూరు, బి.కోడూరు గ్రామాలలో కేంద్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ జ్ఞానా భరణం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీడి రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సాయోజిత పథకాలు అయిన ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, పీఎం కిసాన్ సమాన్, కిసాన్ క్రెడిట్ కార్డు, పీఎం పోషణ అభియాన్, నానో ఫర్టిలైజర్స్, జీవన జ్యోతి భీమా పథకాల గురించి లబ్ధిదారులకు, ప్రజలకు వివరించారు. ప్రతి గ్రామంలో పక్కా ఇళ్లు, కొళాయి కనెక్షన్, మరుగుదొడ్డి, ఉచిత చికిత్స, ఉచిత రేషన్, వంట గ్యాస్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలు లబ్ది పొందారని సూచించారు. దేశంలో ఇప్పటికీ ప్రభుత్వ పథకాలు అందని ప్రజలతో మమేకం కావడంలో వికసిజ్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టారని సూచించారు. వైద్య, ఆరోగ్య రంగంలో, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు దీనిద్వారా దేశంలోని ప్రజలు ఆర్థికంగా లబ్ది పొందారని సూచించారు. వీటిపై గ్రామీణ స్థాయిలో మరికొంత మందికి అవగాహన లేకపోవడంతో లబ్ది చేకూరడం లేదని అట్టడుగు స్థాయి వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందేలా చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని సూచించారు. అలాగే గ్రామంలో డ్రోన్‌ల ద్వారా పంట పిచికారి చేసే విధానాన్ని రైతులకు వివరిస్తూ నానో ఫెర్టిలైజర్స్ ఉపయోగాలను మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వాసుదేవ గుప్తా, ఎంఈఓ మోహన్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఏపీఓ రాజశేఖర్, ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ రంజితా కుమారి, పశు వైద్యాధికారిణి డాక్టర్ గౌసియా, ఈఓఆర్‌డి శ్రీనివాసులు, ఏపీఓ వసుధ, పంచాయితి కార్యద ర్శులు సుబ్బారావు, జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎనర్జీ అసిస్టెంట్లను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎన ర్జిటిక్ ఉద్యోగులు

**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** గ్రామ, వార్డు సచివాలయాలలో ఎనర్జీ అసిస్టెంట్లను జీఎస్‌డబ్ల్యూఎస్ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ జీయన్‌ఎస్ రెడ్డికి మరియు ఏఈ క్రాంతి కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంకు తమ ఎనర్జీ అసిస్టెంట్ల డిమాండ్లను తెలియజేయాలని డిక్లరేషన్ జీఎస్‌డబ్ల్యూ ద్వారానే ఎస్‌ఆర్‌లను ఓపెన్ చేయాలని మరియు జీతభత్యాలు ట్రెజరీ ద్వారానే చెల్లించాలని, విద్యుత్తు ప్రమాదంలో మరణించిన వారి కుటుం బాలకు రూ.50లక్షలు అందజేసి కుటుంబంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధమైన కోర్కెలను తీర్చకపోతే సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లు సమ్మెబాట పడతామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ అసిస్టెంట్లు పుల్లన్న, సందీప్, కుమార్ గౌడ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఆది దంపతులకు వైభవంగా ఊయల సేవ



స్వామి అమ్మవార్లకు ఊయల సేవా నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** లోక కల్యాణం కోసం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున శ్రీస్వామి,అమ్మవార్లకు బుధవారం రాత్రి ఊయలసేవను వైభవంగా నిర్వహించారు.ప్రతి శుక్రవారం,పౌర్ణమి,మూల నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించి మహా గణపతి పూజ అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి,అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించి తరువాత చివరగా ఊయలసేవ జరిపించారు. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామి,అమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ,పుష్పార్చనలు జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరిగింది.

**అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు :** హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరిస్తున్నాయి.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాంప్రదాయ నృత్యం,కూచిపూడి,భరతనాట్యం, భజన వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**శ్రీగిరిపై ముగిసిన శివచతుస్సప్తాహ భజనలు :** లోక కల్యాణం కోసం శ్రీశైల దేవస్థానంలో కార్తిక మాసం సందర్భంగా నిర్వహించిన శివ చతుస్సప్తాహ భజనలు బుధవారంతో ముగిశాయి.ఈ సందర్భంగా ధర్మకర్తల మండల అధ్యక్షులు చక్రపాణి రెడ్డి,పెద్దిరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం రూ.6.14కోట్లు



హుండీల లెక్కింపును పరిశీలిస్తున్న చైర్మన్ చక్రపాణి రెడ్డి, ఈఓ పెద్దిరాజు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కార్తీక మాసం సందర్భంగా శ్రీశైల మల్లన్నకు భక్తులు సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించారు.ఆలయ హుండీల ద్వారా రూ .5,99,46, 630, అన్నప్రసాద వితరణ హుండీ ద్వారా రూ.14,75,550 మొత్తం రూ.6,14,22,180 నగదు రాబడితోపాటు 403 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు,10 కేజీల 160 గ్రాముల వెండి ఆదాయంగా చేకూరినట్లు ఈవో డి.పెద్దిరాజు తెలిపారు.అలాగే యూఎస్ఏ డాలర్లు 118, యూఏఈ దీరామ్స్ 130,యూకే ఫౌండ్స్ 100, ఆస్ట్రేలియా డాలర్లు 44, మలేషియా రింగిట్స్ 22,కెనడా డాలర్లు 20,సింగపూర్ డాలర్లు 19,ఈరోస్ 10 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించినట్లు, ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో,అన్నదానం హుండీ రాబడి ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీ నుంచి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించినట్లు తెలిపారు.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగిందన్నారు.

# టిడిపి అధికారంలోకి వస్తే ముస్లింల పథకాలన్నీ తిరిగి వస్తాయి

**టిడిపి కర్నూల్ అసెంబ్లీ ఇంఛార్జ్ టీజీ భరత్**



**కర్నూలు,మేజర్‌న్యూస్ ప్రతినిధి:** తెలుగుదేశం ప్రభుత్వంరాగానే ముస్లింల కోసం పెట్టిన పథకాలన్నీ తిరిగి వస్తాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 10వ వార్డు పరిధిలోని గుమ్మజ్ ప్రాంతంలో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి ప్రభుత్వంలో దుల్హన్ పథకం ముస్లింలకు ఒక వరంలా ఉండేదని రంజాన్ పండుగ వస్తే ముస్లిం సోదరులు పండుగ చేసుకునేందుకు రంజాన్‌తోఫా ఇచ్చేవారని ఇప్పుడు అవి లేవన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మళ్ళీ రంజాన్ తోఫా వస్తుందని చెప్పారు. మహిళల కోసం టిడిపి ఎన్నో పథకాలు తీసుకొచ్చిందని వివరించారు. కులం, మతం కూడకుండా మంచి వ్యక్తిని చూసి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రజలు కరెంటు స్తంబాలు, కరెంటు వైర్లు, పెరిగిపోయిన నిత్యవసర వస్తువుల ధరలతో ఇబ్బందులు పడుతున్నామని టి.జి భరత్ తో మొరపెట్టుకున్నారు. అర్హత ఉన్నా పింఛన్లు రావడం లేదన్నారు. నగరంలోని ఏ వీధికి వెళ్లినా ప్రజలు ఇవే సమస్యలే చెబుతున్నారని ఆయన వారితో చెప్పారు. తాను గెలిచిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇంతవరకు చాలా మందికి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని.. తనకు గెలిపిస్తే పనితీరు ఎలా ఉంటుందో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేతలు జియా, సల్మాన్, మెహబూబ్ ఖాన్, రఫిక్ అహ్మద్, ఫెరోజ్ ఖాన్, ఆజామ్ ఖాన్, పాల్గొన్నారు.

# కనపడని రేషన్ బండ్లు ..వెతుకుతున్న కార్డుదారులు




**శిరువెళ్ల, మేజర్‌న్యూస్ :** మన రాష్ట్ర ప్రభుత్వం జగనన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి రేషన్ అనిచెప్పి పెట్టిన బండ్లు అవి కనపడకా రేషన్‌కార్డు దారులు శిరువెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వీధుల గుండా తిరుగుతున్నారు. దిక్కుతోచని రేషన్ కార్డు దారులు గతంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల ద్వారానే అరాకొర ప్రజలు రేషన్ తీసుకొని వెళ్లడం జరుగుతుంది. ఇంకా మిగిలిన కొంతమంది రేషన్ బండి వస్తాదని ఎదురు చూపులకే పరిమితమయ్యారు. ఈ రేషన్ బండ్లు పూర్తిగా రాకపోతే ప్రజలు డీలర్ల పైనే ఆధారపడి అక్కడికి వెళ్లి రేషన్ తెచ్చుకోవడం అలవాటు అవుతుందని అలా కాకుండా కొద్దిరోజులు ఈ రేషన్ బండ్ల ద్వారా రేషన్‌ను సప్లయ్ చేయడం అవి ఒకసారి రావడం మరోసారి రాకపోవడంతో ఇప్పటికీ 14వతేది వస్తున్నా రేషన్ బండ్లు మాత్రం కనపడక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుంది. ఈ ప్రజల తీవ్ర ఇబ్బందులను మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి రేషన్ బియ్యాన్ని సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకొని ఆ రేషన్ బండ్లు ఇంటింటికి వెళ్లి రేషన్ సప్లయ్ అయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై మరియు వైయస్‌ఆర్‌సీపి నాయకులపై ఎంతైనా బాధ్యత వుందని ప్రజలు కోరుతున్నారు.

# ఎల్లెల్సీ హంద్రీనీటితో గాజులదిన్నె ప్రాజెక్టు కళకళ

**- ఎల్లెల్సీ నుంచి రోజుకు 270 క్యూసెక్కులు**



ఎస్కేప్ చానల్ ద్వార ఎల్లెల్సీ నుంచి జీడీపీ కి మళ్లిస్తున్న నీరు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టు ఎల్లెల్సీ నీటితో కళకళలాడుతుంది. ప్రస్తుతం ప్రాజెక్ట్కు లో 0.90 టీఎంసీ నీరు ఉంది. ఎల్లెల్సీ నుంచి గత 20 రోజులుగా రోజుకు 270 క్యూసెక్కుల నీరు గోనెగండ్ల ఎస్కేప్ చానల్ ద్వారా జీడీపీని వచ్చి చేరుతున్నాయి. అయితే హంద్రీనీవా నుంచి రైతుల ఆశించినంత మేర నీరు విడుదల కావడం లేదు. ప్రాజెక్టు కట్ట ఎత్తుపనులు జరుగుతుండటం దీనికితోడు ఆరు క్రష్ణ గేట్లను మర్మత్తు చేస్తుండటంతో ప్రాజెక్టులోని నీరు అంతా కిందకు వదలాల్సివచ్చింది. ఈ ఏడాది ఆశించిన మేర వర్షాలు కూడా కురియక పోవడంతో ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరలేదు. దీంతో వచ్చే వేసవిలో ప్రాజెక్టు కింద ఉన్న బండగట్టు (40గ్రామాలకుతాగునీటి పథకం),డోన్, కిష్టగిరి,తాగునీటి పథకాలకు, అవసర సమయంలో కోడుమూరు, కర్నూలు, గూడురు, తదితర ప్రాంతాలకు తాగునీటి విడుదల చేసేందుకు ఇబ్బందిగా మారింది. దీంతో ఈ ప్రాంతాలలో తాగ దీనీటి సమస్య వస్తుందని గమనించిన ఇరిగేషన్ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా గోనెగండ్ల ఎస్కెప్ చానల్ ద్వార రోజుకు 270 క్యూసెక్కుల ప్రకారం జీడీపీ లో గత 20 రోజులుగా నీటిని నిలువ చేస్తున్నారు. దీంతో అడుగంటిన ప్రాజెక్టు నీటితో కళకళలాడుతుంది. ఇక ప్రాజెక్టు అధికారులు, ఆర్డబ్ల్యుఎస్ అధికారులు వచ్చే వేసవికి ఇక తాగునీటి సవ సమస్య కొంత వరకు తప్పినట్లేనని తెలుపుతున్నారు.

# బాధితులకు అండగా నిలవండి

**డోన్ అర్బన్ పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పి కె.రఘువీరారెడ్డి**

**డోన్, మేజర్‌న్యూస్:** పోలీసుస్టేషన్‌లో నమోదు అయ్యే ప్రతి కేసును త్వరతిగతిన పరిష్కరించి, బాదితులకు అండగా నిలవాలని నంద్యాల జిల్లా ఎస్పి కె.రఘువీరారెడ్డి అన్నారు. బుధవారం డోన్ రూరల్ పోలీసుస్టేషన్‌ను నంద్యాల జిల్లా ఎస్పి కె.రఘువీరారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు.

## కేంద్ర కరువు బృందం పర్యటనను విజయవంతం చేయండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** ఈనెల 14వ తేదీన నంద్యాల జిల్లాలో కేంద్ర కరవు బృందం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో పర్యటించనున్న కేంద్ర కరువు బృందం పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర కరువు బృందం పర్యటించే సమయంలో జిల్లాలోని కరువుకు సంబంధించిన సమాచారాన్ని బృందానికి వివరించాలన్నారు. డ్వామా పీడీ బృందానికి లైజనింగ్ అధికారిగా ఉండి జిల్లాలోని కరువు ప్రాంతాల్లో కసర్ అయ్యేలా చూడాలన్నారు. నిర్ణీత సమయంలోనే కరువు బృందాన్ని కలవాలన్నారు. సమాచార శాఖ వారు కరువు బృందం పర్యటనకు సంబంధించి వ్యవసాయ శాఖ, వారి సహకారంతో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర కరువు బృందం పర్యటన విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జిల్లాలో కరువు పరిస్థితులను పరిశీలించిన కేంద్ర బృందం

**కరువు పరిస్థితులపై కలెక్టరేట్‌లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు**

**తిలకించిన కేంద్ర బృంద సభ్యులు**

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :**





కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆస్పరి, ఆదోని, దేవనకొండ, కోడుమూరు మండలాల్లోని కరువు పరిస్థితులను ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం సభ్యులు బుధవారం పరిశీలించారు. నీతి అయోగ్ సీనియర్ రీసర్చ్ ఆఫీసర్ అనురాధ బట్నా, జలశక్తి మంత్రిత్వ శాఖ తాగునీరు, పారిశుధ్య విభాగం అసిస్టెంట్ అడ్వైజర్ సంతోష్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అండర్ సెక్రెటరీ సంగీత్‌కు మార్‌లతో కూడిన బృందం ఆయా ప్రాంతాల్లో కరువు పరిస్థితులను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాయంకాలం కర్నూలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం సభ్యులు తిలకించారు. తదుపరి జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో సమావేశం అయ్యారు. భవిష్యత్‌లో తీసుకోవలసిన కరువు నివారణ చర్యల గురించి సూచనలు చేశారు. జిల్లాలో మిల్లెట్‌పంటలసాగును ప్రోత్సహించాలని సూచించారు. కర్నూలు జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల పత్తి, వేరు శనగ,కంది, టమోటా, ఆముదం, మిరప, ఉల్లి తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని జెసి కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో 24 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని మిగిలిన రెండు మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలియజేశారు. వ్యవసాయ శాఖ సంబంధించి 24 మండలాల్లో 290741 మంది రైతులు నష్ట పోయారని, 238230.92 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని తెలిపారు. ఎస్ డి ఆర్ ఎఫ్ కింద 371 కోట్లు, ఎన్.డి.ఆర్.ఎఫ్ కింద 205.78 కోట్ల రూపాయలకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని వివరించారు. ఉద్యాన శాఖకు సంబంధించి జిల్లాలో 22 మండలాలలో 36,855.33 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిని 57,365 మంది రైతులకు రూ.62. 65 కోట్లు నష్టం వాటిల్లిందని ఇంటర్ మినిస్ట్రియల్ అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.